# అధిక లాభాల ఆశ చూపి మోసం...
# ఎమ్మెల్యే ప్రత్తిపాటికి గ్రామస్తుల ఫిర్యాదు

బాధితుల ఫిర్యాదుపై సమగ్ర దర్యాప్తు జరిపి, వారికి న్యాయం చేయాలని పోలీసులకు సూచించిన ప్రత్తిపాటి
త్వరలోనే అర్హులకు ప్రభుత్వం నుంచి కొత్త పింఛన్లు
ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి, అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి





చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 14 : చిలకలూరిపేట : అధిక వడ్డీల ఆశ చూపడంతో పాటు.. తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పిస్తానని తెలివిగా నమ్మించి తమ కష్టార్జితాన్ని దోచుకున్న వ్యక్తిపై పలు గ్రామాల ప్రజలు శనివారం మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటికి ఫిర్యాదు చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన సమయంలో ఎమ్మెల్యేను కలిసి తమ గోడు విన్నవించుకున్నారు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడుకు చెందిన నాగళ్ల వెంకట్రావు అనే వ్యక్తి.. రూ.10 వేలు మొదలు ఆ పైన మీస్థాయికి తగినంత ఇస్తే, ఆ మొత్తాన్ని తెలిసిన సంస్థల్లో పెట్టుబడులు రూపంలోకి మార్చి, ఎక్కువ లాభాలు అందిస్తానని నమ్మబలికి, అందినకాడికి దండుకొని ఇప్పుడు ముఖం చాటేశాడని ప్రజలు ఎమ్మెల్యే ప్రత్తిపాటికి మొరపెట్టుకున్నారు. తమకు జరిగిన మోసాన్ని ఇప్పటికే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి తెలియచేశామని, వారు విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పారని, తమకు జరిగిన మోసాన్ని గుర్తించి, సమస్యపై ఉన్నతాధికారులతో మాట్లాడి తమకు న్యాయం జరిగేలా చూడాలని చిలకలూరిపేట మండలం గొట్టిపాడు, మిట్టపాలెం, దండమూడి, ఈవూరివారిపాలెం, అవిశాయపాలెం గ్రామస్తులు స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ఫిర్యాదుచేశారు.

గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి పోలీస్ అధికారులతో మాట్లాడి, మోసపోయిన వారికి న్యాయం చేయాలని, పేద, మధ్యతరగతి ప్రజల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి ఇప్పించాలని ఆదేశించారు. బాధితులు ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినందున, అధైర్య పడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి తెలిపారు. జిల్లా ఎస్పీ నేతృత్వంలో చిలకలూరిపేట పోలీస్ వారు పిర్యాదుపై సమగ్ర దర్యాప్తు జరిపి, మీకు తగిన న్యాయం చేస్తారని ప్రత్తిపాటి బాధితులకు భరోసా ఇచ్చారు.

త్వరలోనే అర్హులకు కొత్త పింఛన్లు

సామాజిక పింఛన్లు పొందే అర్హులకు ప్రభుత్వం త్వరలోనే శుభవార్త చెబుతుందని, అర్హులైన వారికి తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుతాయని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా పింఛన్లు కావాలని పలు అర్జీలు తన దృష్టికి రావడంపై స్పందించారు. ఇప్పటికే ప్రభుత్వం అర్హులైన వితంతువులకు కొత్త పింఛన్లు అందిస్తోందని, అలానే వికలాంగులకు న్యాయం చేసిందన్నారు. వృద్ధులకు కూడా త్వరలోనే న్యాయం చేస్తుందని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, మద్దిబోయిన శివ, బేరింగ్ మౌలాలి, పట్టణ సి.ఐ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా . ఎన్.టి.ఆర్. జిల్లా . గుంటూరు జిల్లా . పల్నాడు జిల్లా . బాపట్ల జిల్లా

# కర్లపాలెంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 14: నేడు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో జనసేన పార్టీ దిమ్మ వద్ద జెండా వందనం చేసినంతరం కర్లపాలెంలో రమణ హాస్పటల్లో పేషంట్స్ కి బ్రేడ్, బిస్కట్లు,పండ్లు పంపిణి చెయ్యటం జరిగింది ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ,మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు,మాజీ కర్లపాలెం జనసేన పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ఆకుల వెంకట నారాయణ,బాపట్ల జనసేన పార్టీ సీనియర్ నాయకులు కారుమూరి ఆంజనేష్,కర్లపాలెం మండల సంయుక్త కార్యదర్శి షైక్ ఆరిఫ్,శరబంది,నరేష్, సోమన సురేంద్ర, అడపాల వంశీకృష్ణ మరియు జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నగదు బదిలీ చేస్తా అని మోసం చేసిన ముద్దాయి అరెస్ట్ ఎస్సై రవీంద్ర

పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 14:8 గంటల్లో నిందితుడ్ని అరెస్ట్ చేసిన కర్లపాలెం ఎస్ ఐ ఎస్ రవీంద్ర బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలోని హెచ్ పి పెట్రోల్ బంకు లో పని చేస్తున్న మహిళ ను ఫోన్ పే లో డబ్బులు పంపిస్తా చేతికి డబ్బులివ్వమని ,డబ్బు తీసుకొనీ ఊడయించిన ఉంగుటూరు మండలానికి చెందిన షేక్ కాలేషా. ఘటన జరిగిన 8 గంటల్లోనే నిందుడిన్ని అరెస్ట్ చేసి డబ్బు రికవరీ చేసిన కర్లపాలెం మండల ఎస్ ఐ ఎస్ రవీంద్ర.



# మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 6 వ మహాసభలు జయప్రదం చేయండి : డి వి సుబ్బారావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు

పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 14: రాజమండ్రిలో మార్చి 16 17 18 తేదీలలో జరిగే ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆరవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బాపట్ల జిల్లా నుండి అధిక సంఖ్యలో మున్సిపల్ కార్మికులు 16వ తేదీన జరిగే ర్యాలీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరుకావాలని సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డివి సుబ్బారావు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కార్మిక వర్గపు సేవలు అత్యంత కీలకమైనవని ప్రజా ఆరోగ్యంలో కీలకపాత్ర వహించేందుకు ప్రజలు వదిలిన మలినాలు తీసివేస్తూ అంటురోగాలు ప్రజలకు అంటకుండా ప్రతి దినం సేవలందిస్తూ వైద్యులు కన్నా ముందే ప్రతి దినం వైద్యం చేసే వారే పారిశుద్ధ్య కార్మికులని వారి యొక్క ప్రధాన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు సుప్రీంకోర్టు సైతం శాశ్వత పని ఉన్నచోట కార్మికులను ఉద్యోగ సిబ్బందిని ఒప్పంద కార్మికులుగా ఉంచరాదని అలాగే ఉంచితే వారిని వారి శ్రమను అవమానించినట్టేనని వారిని పరిమినెంట్ చేసి పర్మినెంట్ ఉద్యోగులుగా వర్తించే అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును గౌరవించే ప్రభుత్వాలే లేవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టారు మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఎన్నికలకు ముందు సకాలంలో పిఆర్సీవేసి వేతనాలు పెంచుతామని ఒప్పంద సిబ్బందిని రెగ్యులర్ చేస్తామని పెండింగ్ బకాయిలు ను రెగ్యులర్ ఉద్యోగులకు చెల్లిస్తామన్న హామీ మరణించిన రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు తిరిగి పనులకు రూపకల్పన చేస్తామన్న హామీలు హామీలుగానే మిగిలిపోయా అన్నారు ఔట్సోర్సింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు ఎటువంటి కోత లేకుండా అందివ్వడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మనసే రావడం లేదన్నారు పండగ పూట కార్మికులు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడానికి ఇంకా ఎన్ని యుగాలు ఎదురు చూడాలని ప్రశ్నిస్తుంది ఉద్యమిస్తుంది ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఈ దశలో మన పూర్వీకులు పోరాడి సాధించి పెట్టిన కార్మిక చట్టాలను హక్కులను కాపాడుకునేందుకు మున్సిపల్ రంగ కార్మికులకు భవిష్యత్తు పోరాటాలకు దిశ దశలను చూపేందుకు మార్చి 16 17 18 తేదీలలో రాజమండ్రిలో జరగనున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆరవ మహాసభలు వేదిక కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కోట్లూరి కామాక్షి ఎర్రం శెట్టి సత్యవతి సాల్మన్ దలై విజయలక్ష్మి సాల్మన్ షేక్ అల్లాబక్షి గుర్రాల శేషమ్మ నిమ్మకాయల నాగరాజు దలై దుర్గారావు రాజా చలంచర్ల నిమ్మకాయల నాగరాజు తదితర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు పాల్గొన్నారు



# ఈనెల 16 నుండి 10వ తరగతి పరీక్షలు: ఎంఈఓ దేవరాజ్.

భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చ్, 14: ఎస్ ఎస్ సి బోర్డు ప్రకటించిన ప్రకారం ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభమై 30 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని భట్టిప్రోలు మండల విద్యాశాఖ అధికారులు పులి లాజర్,ఎన్ దేవరాజు లు శనివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 వ తేదీన తెలుగు పరీక్ష,18న హిందీ,21న ఇంగ్లీష్, 23న గణితం,25న పిఎస్,28న బి ఎస్,30 వ తేదీన సోషల్ స్టడీస్ పరీక్ష జరుగుతుందని వారు తెలిపారు.భట్టిప్రోలు మండల పరిధిలో5జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలు,2 ఎయిడెడ్ పాఠశాలలు,4 ప్రైవేటు పాఠశాలలలో 591 మంది విద్యార్థులు పరీక్షలు వ్రా యనున్నట్లు ఎంఈఓ లు తెలిపారు.591 మంది విద్యార్థులకు 3 పరీక్షా కేంద్రాలను(భట్టిప్రోలు తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాల,ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పల్లికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల)ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ లు పేర్కొన్నారు.ఐలవరం పాఠశాలలో 280 మందివిద్యార్థులు,భట్టిప్రోలుపాఠశాలలో251 మంది విద్యార్థులు,కే..పల్లి కోన పాఠశాలలో 60 మంది విద్యార్థులు పరీక్షలకుహాజరుకానున్నట్లువారుతెలిపారు.పరీక్షల కు హాజరయ్యే విద్యార్థులు గం 8.45.లకే పరీక్షా కేంద్రాల వద్దకు రావాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ లు లాజర్,దేవరాజ్ లు పేర్కొన్నారు.



# భావి భారత పౌరులు గా ఎదగటానికి ఒక చక్కని వేదిక అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్






పెన్ పవర్ తాడేపల్లి 14: తాడేపల్లి మండలం బ్రాహ్మానంద పురం గ్రామంలో శనివారం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆద్వర్యం లో తాడేపల్లి మండలం బ్రహ్మానంద పురం ఏరియాలో ఉన్న అంగన్వాడీ సెంటర్ నందు ఏ.పి.జె. అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సమావేశం జరిగినది. ఈ సమావేశం లో 12 మందిని మంత్రులు గా ఎన్నుకోవటం, ఎన్నికైన మంత్రులకు , పార్లమెంట్ సభ్యులకు వారి వారి భాద్యతలు విధుల గురించి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా ఈ విధంగా మాట్లాడారు బాలల పార్లమెంట్ అనేది 5-18 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు, తమ గ్రామ లేదా పాఠశాల స్థాయిలో ప్రజాస్వామ్య విధానాలను, నాయకత్వ లక్షణాలను నేర్చుకునే వేదిక,ఇది పిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం, మరియు పర్యావరణం వంటి అంశాలపై చర్చిస్తూ,తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి, వారి భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి ఏర్పాటు చేయబడిన ఒక చక్కని వేదిక అని మన తాడేపల్లి మండలంలో 10 గ్రామాలలో ఇలానే బాలల పార్లమెంట్ గ్రూప్ లు ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు. తరువాత కమ్యూనిటీ ఆర్గనైజర్ అత్తోట పోతురాజు మాట్లాడుతూ ఏ పి జె అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ ముఖ్య ఉద్దేశ్యాం పిల్లల్లో బాధ్యత, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం, ప్రజాస్వామ్యం పై అవగాహన ఓటింగ్, చర్చలు, నిర్ణయం తీసుకోవడం వంటి ప్రక్రియలపై ప్రాథమిక అవగాహన కల్పించడం, సమాజం పట్ల భాధ్యత పాఠశాల లేదా గ్రామంలోని పిల్లలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం, పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తపరిచేలా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం ఈ బాలల పార్లమెంట్ గ్రూప్ ద్వారా జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది ఎన్. నాగమణి ఏ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ గ్రూప్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్యాస్ నిల్వలుతగ్గిందని, ధరలు పెరుగుతున్నాయన్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు

జిల్లాలోని వివిధ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు మరియు గ్యాస్ డీలర్ల తో సమీక్ష
జిల్లాలో గ్యాస్ కు ఎలాంటి ఇబ్బంది లేదు
ఓటీపీ ద్వారా మాత్రమే సిలిండర్ డెలివరీ తీసుకోవాలి
:జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట

పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 14: ఇరాన్ ఇరాక్ యుద్ధ నేపథ్యంలో జిల్లాలో గ్యాస్ నిల్వలుతగ్గిదని ధరలు పెరుగుతున్నాయన్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నంది జిల్లా పౌరసరఫరాల అధికారి జమీర్ భాషా,జిల్లాలోని వివిధ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు మరియు గ్యాస్ డీలర్లతో గ్యాస్ ధరలు గ్యాస్ నిల్వ,మరియు ధరలు వంటి అంశాల పై జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జె సి మాట్లాడుతూ ఇరాన్ ఇరాక్ యుద్ధ నేపథ్యంలో గ్యాస్ నిల్వలుతగ్గిదని, ధరలు పెరుగుతున్నాయన్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు చూచించారు. జిల్లాలోని ఎల్పిజి గృహ వినియోగదారులు గ్యాస్ కోసం ఇబ్బందు పడాల్సిన పనిలేదని తగినన్ని నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గృహ వినియోగదారులు ఓటీపీ ద్వారా మాత్రమే సిలిండర్ డెలివరీ తీసుకోవాలని ప్రజలకు సూచించారు. సాధారణ గృహ వినియోగదారులకు మరియు సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాలలు, వైద్య విద్య అవసరాలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిలువచేసినా మరియు అక్రమంగా విక్రయించినా నిత్యవసర సరుకుల చట్టం 1955 క్రింద కేసులు నమోదుచేసి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గ్యాస్ తీసుకోవడం లోను బుకింగ్ చేసుకోవడం లో సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము నందు కంట్రోల్ రూమ్ మొబైల్ నెంబర్ 94932 47765నకు సోమవారం నుంచి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలకు చూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు,సి ఎస్ డి టి లు, వివిధ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు మరియు గ్యాస్ డీలర్లు పాల్గొన్నారు.



# నాడు ఒక్క అడుగుతో ప్రయాణం

## నేడు కోట్లాది మందితో పయనం....జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

పెన్ పవర్, గుంటూరు, మార్చి, 14. పవన్ కళ్యాణ్ హృదయ వేదన నుంచే జనసేన పార్టీ పురుడు పోసుకుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పదమూడేళ్ల క్రితం ఒక్క అడుగుతో , ఒక మహోన్నతమైన ఆశయంతో ఉద్భవించిన జనసేన పార్టీ రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విప్లవత్మాకమైన మార్పుకు శ్రీకారం చుట్టిందని అయన అన్నారు. జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 22వ డివిజన్ పరిధిలోని శ్రీనివాసరావుతోటలో పెద్దఎత్తున వేడుకలు నిర్వహించారు. తొలుత తొలి వీరమహిళ నాయకురాలు రాజనాల నాగలక్ష్మి తో పార్టీ జెండాను ఆవిష్కరించారు. బాణాసంచా కాల్చుతూ కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీనివాసరావుతోట , రామనామ క్షేత్రం , అడపా బజార్ , సంపత్ నగర్ , జీ టీ రోడ్డు మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్ర విభజన మరోవైపు వైసీపీ అరాచక పాలనలో చీకటిమయమైన ఆంధ్రప్రదేశ్ కు జనసేన చిరుదీపమైందన్నారు. అవమానాలు, అవహేళనలు , ఎన్నో గండాలు దాటుకొని పవన్ కళ్యాణ్ ప్రజలకోసం నిలబడిన తీరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రజాక్షేత్రంలో ఏ రాజకీయ పార్టీ సాధించని 100 % విజయాన్ని నమోదు చేసుకొని జనసేన రికార్డు సృష్టించిందన్నారు. పవన్ కళ్యాణ్ ప్రతీ ఆలోచన , ప్రతీ అడుగు ప్రజల కోసమేనని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పోరాటాల త్యాగ ఫలితమే నేటి కూటమి ప్రభుత్వ ఏర్పాటని వ్యాఖ్యానించ్చారు. నీతీ నిజాయితీ , నిస్వార్థం కలిగిన పవన్ కళ్యాణ్ తో ప్రయాణం జనసైనికులకు గర్వకారణమని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో మహాలక్ష్మి , బీజేపీ భవాని ,



మారుతీ కిషోర్ , ఆనంద్ సాగర్ , మెహబుబ్ భాషా , బండారు రవీంద్ర, కోలా అంజి , సుబ్బారావు , రమేష్ తాడివాక రమణ , నాజర్ వలి , అప్పిశెట్టి రంగా , శేషు , స్టూడియో బాలాజీ , కొరివి రాజు , ఒంగోలు శ్రీను, కోటంశెట్టి బాలు , స్వామి , కొనగాల శేషు , హఫీజ్ , శెట్టి శ్రీను , సోమిశెట్టి నవీన్ , పులిగడ్డ గోపి , నరసింహారావు, టీ కోటయ్య , దళవాయి పుష్ప , కుమారస్వామి, ఏడుకొండలు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు 'రంజాన్ తోఫా' : గాండ్ల నాగేంద్రుడు దంపతుల ఉదారత

పెన్ పవర్ వినుకొండ మార్చి 14: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక యూటీఎఫ్ (ఖుఖీ) కార్యాలయం నందు యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు గాండ్ల నాగేంద్రుడు మరియు వారి సతీమణి లక్ష్మీ సామ్రాజ్యం సహకారంతో 25 ముస్లిం మైనారిటీ కుటుంబాలకు నిత్యవసర సరుకులు మరియు తాజా కూరగాయలను పంపిణీ చేశారు. దాతలు నాగేంద్రుడు మాస్టర్ దంపతులు మాట్లాడుతూ.. పండుగ పూట నిరుపేద కుటుంబాలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, చిన్న సహాయం అందించడం తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. పంపిణీ చేసిన కిట్లలో బియ్యం, వంట నూనె, పప్పు దినుసులతో



పాటు వంటకు కావాల్సిన అన్ని రకాల కూరగాయలను అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు పమిడిపల్లి అనిల్ రాజ్ మాట్లాడుతూ.. సమాజం పట్ల బాధ్యత కలిగిన నాగేంద్రుడు మాస్టర్ వంటి దాతల సహకారం వల్లే తమ ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమానంతరం దాతలను ఫౌండేషన్ సభ్యులు మరియు లబ్ధిదారులు దృశ్యాలువతో సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు గుమ్మడి మనోహర్, జాయింట్ సెక్రెటరీ పెనుమాల వెంకటరావు, ట్రెజరర్ కే సునీల్, ఉపాధ్యాయులు రామారావు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# సెలవు రోజుల్లో జిఎంసి క్యాష్ కౌంటర్లను సద్వినియోగం చేసుకుంటున్న పన్ను బకాయిదారులు...కమిషనర్ మయూర్ అశోక్

పెన్ పవర్,గుంటూరు, మార్చి, 14. 2025--26 ఆర్థిక సంవత్సరము ఆస్తి పన్ను, బకాయిలను చెల్లించుటకు వీలుగా ఆదివారం శెలవు రోజైనా కూడా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లో ఏర్పాటు చేసిన పన్నుచెల్లింపు కేంద్రాలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని, బకాయిదార్లు సద్వినియోగం చేసుకోవాలని నగర కమీషనర్ కె.మయూర్ అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలు ఆస్తి, ఖాళీ స్థల పన్నులు మరియు నీటి



పన్నులు పూర్తిగా చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. రెండో శనివారం పన్ను చెల్లింపుదారులు విరివిగా చెల్లించారన్నారు. ఆదివారం సెలవు రోజైనప్పటికీ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో పన్నుచెల్లింపు కేంద్రాలు పనిచేస్తాయని బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇఫ్తార్ విందు వేదిక మార్పు..ఏ-ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో పవిత్ర రంజాన్ ఇఫ్తార్ విందు...జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ...

పెన్ పవర్, విజయవాడ, మార్చి,14. ఈ నెల 16వ తేదీన పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ విందు కార్యక్రమం గతంలో నిర్ణయించిన విధంగా విజయవాడలోని ఏ1-కన్వెన్షన్ సెంటర్‌లో కాకుండా ఏ-ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఇఫ్తార్ విందు కార్యక్రమానికి సంబంధించిన వేదిక మార్పు చేయడం జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఇఫ్తార్ విందు లో పాల్గొనే మత పెద్దలు, ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు వేదిక మార్పును గమనించి ఏ ప్లస్ కన్వెన్షన్ కు హాజరు కావాలని ఆయన కోరారు.ఇందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన శనివారం కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఇఫ్తార్ విందుకు రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, వివిధ వర్గాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరు కానున్నారని ఈ నేపథ్యంలో కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమ వేదిక వద్ద పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, శుద్ధమైన తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, అతిథులు కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అతిథులు సౌకర్యవంతంగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తిచేయాలని తెలిపారు. ముస్లిం సోదరులకు



పవిత్రమైన రంజాన్ మాసం నేపథ్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా, సోదరభావాన్ని పెంపొందించేలా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ సీఈవో యాకూబ్ భాషా, విజయవాడ ఆర్‌డీవో టి.వి.సతీష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, ప్రోటోకాల్ డైరెక్టర్ టి.మోహన్‌రావు,వక్ఫ్ బోర్డు అధికారులు ఆదం షఫీ, మస్తాన్ కరీముల్లా పాల్గొన్నారు...

# గృహ ప్రవేశాలకు సిద్ధంగా జక్కంపూడిలో 2,256 టిడ్కో ఇళ్లు...జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ...





పెన్ పవర్, విజయవాడ, మార్చి, 14. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని లబ్ధిదారులు తమ సొంతింటిలోకి సగర్వంగా అడుగుపెట్టేందుకు వీలుగా జక్కంపూడిలో నిర్మించిన 2,256 టిడ్కో ఇళ్లు సిద్ధంగా ఉన్నాయని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఈ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, టిడ్కో ప్రాజెక్టు డైరెక్టర్ బి.చిన్నోడు తదితరులతో కలిసి జక్కంపూడిలోని టిడ్కో ఇళ్ల ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. నిర్మాణ పనులు పూర్తయిన ఇళ్లలో కల్పించిన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య వ్యవస్థలు, నీటి సరఫరా ఏర్పాట్లు, రహదారులు, పరిసరాల అభివృద్ధి వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతతో పూర్తయిన తీరును గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను వివరించారు. ఈ గృహ సముదాయంలో సైట్ ఏలో నివసించే ప్రజలకు తాగునీటి సరఫరా అందించేందుకు 5 లక్షల లీటర్ల ఎలివేటెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయిందని, మిగిలిన సైట్లకు సంబంధించిన 14 లక్షల లీటర్ల ట్యాంకు పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణ కోసం సీవెజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ)ను కూడా ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్లు వివరించారు. కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలు, విద్యుత్ సదుపాయం, అంతర్గత రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలను నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులకు సౌకర్యవంతమైన నివాస వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చడంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పారు.

జక్కంపూడిలోని సైట్--ఎలో 23 బ్లాకుల్లో నిర్మించిన 1,104 ఇళ్లు, సైట్--డిలోని 24 బ్లాకుల్లో నిర్మించిన 1,152 ఇళ్లు మొత్తం 2,256 ఇళ్లు లబ్ధిదారులకు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ ఇళ్లలో గృహ ప్రవేశాలు నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే మిగిలిన సైట్--బి, సైట్--సి ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో టిడ్కో, మునిసిపల్ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు....

# వంట గ్యాస్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ... జిలా జాయింట్ కలెకర్ ఎస్.ఇలక్కియ...





పెన్ పవర్, విజయవాడ, మార్చి, 14. జిల్లాలో వంట గ్యాస్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని.. ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. శనివారం జేసీ ఇలక్కియ అధికారులతో కలిసి విజయవాడ ఆటోనగర్‌లోని మాధవ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని, హెచ్‌పీ గ్యాస్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ నిల్వలు అవసరం మేరకు ఉన్నాయని, సరఫరా వ్యవస్థను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు గ్యాస్ కొరతపై ఎలాంటి అపోహలకు లోనుకావద్దని, సాధారణ విధంగానే గ్యాస్ సరఫరా కొనసాగుతోందని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు కూడా వినియోగదారులకు నిర్దేశ సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంట గ్యాస్ సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఇందుకోసం 9154970454 ఫోన్ నంబర్‌తో కంట్రోల్ రూం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. జిల్లాలో గ్యాస్ సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు ఆయిల్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలు అనవసరంగా గ్యాస్ నిల్వ చేసుకోవడం లేదా అపోహలను నమ్మడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశముందని, అందువల్ల అలాంటి చర్యలకు పాల్పడకూడదని జేసీ ఇలక్కియ విజ్ఞప్తి చేశారు. జేసీ వెంట డీఎస్‌వో పి.వాణి, ఏఎస్‌వో వి.శ్రీనివాస్,విజయవాడ తూర్పు తహసీల్దార్ ఆర్.రోహిణిదేవి ఉన్నారు....

# రూ.9 కోట్లతో త్వరలో అభివృద్ధి పనుల ప్రారంభం : ప్రత్తిపాటి

**గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం నుంచి రూ.18 కోట్ల పనులకు పాలనా అనుమతులు.**

**వర్షాకాలం నాటికి పట్టణవ్యాప్తంగా సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తికావాలి.**

**8వ వార్డులో రూ.16.20లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, డ్రైన్లను ప్రారంభించిన ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 14 : చిలకలూరిపేట : త్వరలోనే రూ. 9కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నామని, నియోజవకర్గంలోని గ్రామాల్లో తాగునీటి కోసం ప్రభుత్వం రూ. 18కోట్లతో పాలనా అనుమతులు మంజూరు చేసిందని, పనిచేసే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి, సంక్షేమం ఎలా జరుగుతాయో కూటమిప్రభుత్వ పనితీరే పెద్ద ఉదాహరణ అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని 8 వ వార్డులో రూ. 16.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, డ్రైన్లను కూటమి నాయకులతో కలిసి శుక్రవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎక్కడా రోడ్లు, డ్రైన్ల సమస్య ఉత్పన్నం కాకూడదని, ప్రజలకు అసౌకర్యం లేకుండా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణం చేపట్టాలని ప్రత్తిపాటి సూచించారు. వర్షాకాలం నాటికి పట్టణంలోని సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులన్నీ పూర్తయ్యేలా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని, తాగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు జయరాం రెడ్డి, టీడీపీ నాయకులు మద్దిబోయిన



శివ, అమరా రమాదేవి, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, కొత్త కుమారి, కునాల ప్రమీల, లక్ష్మీ తిరుమల, జంగా సుజాత, కంచర్ల కరుణ, వార్డు నాయకులు గంగాధర్, సుబ్బారావు, ఆలపాటి వెంకట్రావు, గోరంట్ల శ్రీను, హరిబాబు రెడ్డి, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కుర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం

భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చి,14: మండలం కేంద్రమైన చుండూరు లో జనసేన పార్టీ13 వ ఆవిర్భావ దినోత్సవంను వైభవంగా నిర్వహించారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామమూర్తి ఏర్పాటు చేసిన ఆవిర్భావ కార్యక్రమం లో ముఖ్య అతిది గా పాల్గున్న బాపట్ల జిల్లా సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొని భారీ కేక్ ను కటింగ్ చేశారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 2014లో అప్పటి పరిస్థితుల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పార్టీని ప్రారంభించారన్నారు. ఆవిర్భావ పరిస్థితులను గుర్తు చేశారు.ఆ రోజు వేమూరు నియోజకవర్గం నుండి పలువురు నాయకులు పార్టీకి అండగా నిలిచారన్నారు. మొదట్లో కొద్ది మందితో మొదలు అయిన పార్టీ ఆవిర్భావం,నేడు నియోజకవర్గంలో వేల సంఖ్యలో సభ్యులుగా చేరటం జరిగిందన్నారు. వారితోపాటు అనేకమంది పార్టీ అభిమానులు అండగా ఉన్నారన్నారు.ప్రతి సవంత్సరశీ ఈ ఆవిర్భావ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఆరాధ తర్వాత జరుగుతుందన్నారు. ప్రస్తుతం మనకు అన్ని కమిటీలు వచ్చాయన్నారు. అప్పుడు మొదట్లో ఏమి లేని సమయం నుండి ఇప్పటి వరకు జనసేన కు కార్యకర్తలు ఎప్పుడు అండగా ఉండి, అందరూ కూడా క్రమశిక్షణ గా వున్నారని శ్రీనివాసరావు గుర్తు చేశారు.వేమూరు నియోజకవర్గం జనసేన అడ్డగా ఉందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో కొట్టు రవి నాయుడు, తిరుమల,నాగరాజు, రామకృష్ణ మొదలగు జనసేన కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.



# వెంగల్ రెడ్డి నగర్ 8వ వార్డు మసీదు వద్ద 'మాస్ శానిటేషన్ డ్రైవ్'

## పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని మసీదుల పరిసరాల్లో పారిశుధ్య పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద బాబు





నరసరావుపేట పెన్ పవర్ మార్చి14: ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, నరసరావుపేట నియోజకవర్గంలోని శనివారం అన్ని మసీదులు మరియు ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను (మెగా శానిటేషన్ డ్రైవ్) నిర్వహిస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మసీదుల పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. వారం రోజుల ముందు నుండే మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు మరియు బ్లీచింగ్ చల్లడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. పారిశుధ్యంతో పాటు విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామని, నియోజకవర్గంలో మత సామరస్యాన్ని చాటేలా అందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ఆయన ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పశువుల రక్షణకు టీకాలే 'శ్రీరామరక్ష'

## గాలికుంటు వ్యాధి నివారణ టీకా పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టరు చదలవాడ అరవింద బాబు




నరసరావుపేట పెన్ పవర్ మార్చి14: పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధిని అరికట్టేందుకు పశుపోషకులందరూ తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. శనివారం నరసరావుపేటలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా రూపొందించిన గోడ పత్రికలను (పోస్టర్లను) ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పశు సంపద రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మార్చి 16 - 2026 నుండి ఏప్రిల్ 29 - 2026 వరకు జరిగే ఈ ఉచిత టీకా కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోని పశువులకు టీకాలు వేసేలా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశువులకు తీవ్రమైన జ్వరం రావడం, మేత మేయకపోవడం. నోటి నుండి అధికంగా లాలాజలం (చొంగ) కారడం. నోరు, నాలుక మరియు కాళ్ల గిట్టల మధ్య పుండ్లు ఏర్పడటం. పాలు ఇచ్చే పశువుల్లో దిగుబడి గణనీయంగా తగ్గిపోవడం మరియు చూడి పశువులు ఈచుకపోవడం జరుగుతుంది. గాలికుంటు వ్యాధి నివారణకు టీకా ఒక్కటే మార్గం. 4 నెలల వయస్సు దాటిన ప్రతి ఆవు, గేదె జాతి పశువుకు తప్పనిసరిగా టీకా వేయించాలి. ఈ టీకాల వల్ల పాల ఉత్పత్తి తగ్గదు, పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుంది, అని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. పశుపోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ...




పెన్ పవర్, గుంటూరు, మార్చి, 14. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16వ తేదీన తుళ్లూరులో పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఈ కార్యక్రమంలో భాగంగా తుళ్లూరులో ముఖ్యమంత్రి హాజరవుతున్నారు. తుళ్లూరులో ఆర్యవైశ్య ట్రస్టుకు ప్రభుత్వం కేటాయించిన 6.80 ఎకరాల స్థలంలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి ఆర్యవైశ్య ట్రస్ట్ ఏర్పాటు చేసిన 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రారంభిస్తారు. ఫోటో గ్యాలరీని సందర్శిస్తారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మొత్తం ఏర్పాట్లను పరిశీలించారు.. ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ మరియు ఆర్యవైశ్య ట్రస్ట్ ప్రెసిడెంట్ రూంది రాకేష్ వివరాలను అందిస్తూ పదివేల మంది కార్యక్రమానికి హాజరవుతారన్నారు. 120 రోజుల్లో ప్రస్తుత ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, అదనపు ఎస్పీ ఏ టీవీ రవికుమార్, డిఎస్పి మురళీకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, రహదారులు భవనాలు శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాసమూర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, విద్యుత్ శాఖ పర్యవేక్షకు ఇంజనీర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో రాయండి... విజయం మనదే...జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా...



పెన్ పవర్, గుంటూరు, మార్చి 14. ఈ నెల 16వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపుతూ స్ఫూర్తిదాయక సందేశాన్ని శనివారం విడుదల చేశారు. గుంటూరు జిల్లా నుండి స్టేట్ టాపర్ లుగా ఎక్కువ మంది నిలబడతారని నమ్మకం ఉందన్నారు."మీ భవిష్యత్తు బాగుండాలి" అందుకు పదవ తరగతి మొదటి మెట్టు అని దానిలో అద్భుత ప్రతిభ కనబరచాలని సూచించారు.పరీక్షలు అంటే భయం అవసరం లేదు.. ఆత్మవిశ్వాసం ఉండాలి.. బాగా చదవాలి. ఉత్తీర్ణత సాధించగలమని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలకు బాగా చదివాను, పరీక్షలు బాగా రాస్తాను, మంచి మార్కులు సాధిస్తాను అనే సంకల్పం ముఖ్యమని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని ఉత్తమ విద్య పొందారని... బాగా చదవారని.. ర్యాంక్ లు సాధించగలరని నమ్మకం ఉందన్నారు. తల్లిదండ్రులు గర్వపడే విధంగా మీరు సమాజంలో ఉన్నత స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ ప్రేరణ కల్పించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారు. వారి కష్టాలకు ఫలితం చూపించాలి అని ఆకాక్షించారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యంతో ఉండాలని ఇప్పటి వరకు చదివిన సబ్జెక్టులను క్షుణ్ణంగా పునఃశ్చరణ చేయాలని సూచించారు. ఎటువంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

# ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



ఆలమూరు (కోనసీమ) : పెన్ పవర్ ప్రతినిధి మార్చి 14: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రమైన ఆలమూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న జనసేన పార్టీ స్థాపన వద్ద పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతీ కార్యకర్త నడుచుకుంటున్నారని ఆయన ఆశయాలను మనమందరం ముందుండి నడిపిద్దామని పలువురు నాయకులు సూచించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

'ఐదు రోజులకు'

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి'

93948 55244

షరతులు వర్తిస్తాయి


# ఒత్తిడి లేకుండా పది పరీక్షలు రాయాలి

## విద్యార్థులకు సూచించిన ప్రముఖ సమాజ సేవకులు మోపర్తి జాన్




పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 14: సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ బాలికల వసతి గృహంలో పౌష్టికాహారం కిట్ పంపిణీ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా పది పరీక్షలు రాయాలని ప్రముఖ సమాజ సేవకులు మోపర్తి జాన్ కోరారు. శనివారం పట్టణంలోని మార్కెట్ వద్ద గల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో పదో తరగతి విద్యార్థినిలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశకు పదో తరగతి పరీక్షలు అత్యంత కీలకం అన్నారు. చదివిన పాఠ్యాంశాలన్ని గుర్తుంచుకొని విజయవంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలని, దీనికోసం తమ సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అరకిలో బూస్ట్, అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్ తో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 500 మందికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకించి బాలికలు ఆరోగ్యంగా ఉంటే సమాజం శక్తి వంతంగా ఉంటుందన్నారు. విద్యాభివృద్ధికి తాము ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి స్టీవ్ కోలిన్స్, వార్డెన్ కాటూరి సుజాత, సిబ్బంది పద్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు...




పెన్ పవర్, గుంటూరు, మార్చి, 14. హాజరైన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, ఇతర నాయకులు దయాగుణానికి ప్రతీక రంజాన్ పండుగ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో గుంటూరులోని పొన్నూరు రోడ్ లో బీ కన్వెన్షన్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, నగర డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కూటమి కార్పొరేటర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు కన్నులవిందుగా సాగిందన్నారు. పవిత్ర రంజాన్ మాసం ఆత్మపరిశీలనకు, ఉపవాస దీక్ష ద్వారా ఆత్మశుద్ధికి, పరస్పర సహకారానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రంజాన్ మాసం మనిషిలో సహనం, దాతృత్వం, సోదరభావం పెంపొందించే పవిత్ర సమయం అని చెప్పారు. ముస్లిం సోదరులకు స్వయంగా ఇఫ్తార్ విందును వడ్డించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు., సమాజంలో సామరస్యాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.

# సామాన్య ప్రజనికానికి నడ్డి విరుస్తున్న గ్యాస్ ధరలు



అమరావతి; పెన్ పవర్ ప్రతినిధి మార్చి 14: యుద్ధం వలన భారతదేశంలో గ్యాస్ ధరలు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేకపోవటం వలన జీవనోపాధి కోల్పోతున్న చిరు వ్యాపారస్తులు వినియోగదారులు బ్లాక్ మార్కెట్లో కొనుక్కోవలసిన పరిస్థితి వచ్చిందని సిపిఎం పార్టీ కార్యదర్శి బి సూరిబాబు అన్నారు నేడు పాత లారీ ఆఫీస్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలు పెంపుపై నిరసన వ్యక్తం చేశారు బి సూరిబాబు మాట్లాడుతూ గత రెండు వారాల నుండి అమెరికా సామ్రాజ్యవాదం ఇరాన్ పై యుద్ధం చేస్తుంది దీని వలన పశ్చిమ దేశాలు ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వేలాదిమంది పసిపిల్లలతో సహా చనిపోతున్నారని యుద్ధం ఆపాలని ప్రపంచశాంతి కాపాడాలని అన్నారు యుద్ధం వలన భారతదేశం పై ప్రభావం పడుతుందని దానివల్లనే నేడు వంటగ్యాసు కమర్షియల్ గ్యాస్ మార్కెట్లో బ్లాక్ ను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని డీజిల్ పెట్రోల్ ధరలు కూడా పెరగనున్నాయని అన్నారు గ్యాస్ వినియోగదారులు బుక్ చేద్దాం అనుకుంటే బుకింగ్ కావట్లేదని కేంద్ర ప్రభుత్వం బ్లాక్ చేసిందని యస్మ చట్టాన్నిప్రయోగించిందని సూరిబాబు అన్నారు దేశ ఆర్థిక వ్యవస్థ పై యుద్ధ ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చొరవ తీసుకొని భారతదేశం యుద్ధం ఆపించే ప్రయత్నం చేయాలి ప్రపంచ దేశాలనీ ఒప్పించే ప్రయత్నం భారత దేశానికి ఎప్పటినుంచో అలీన ఉద్యమ చరిత్ర ఉన్నదని అన్నారు దేశ ప్రజలను ఆర్థిక ఇబ్బందులు జీవన ఉపాధి కోల్పోయే పరిస్థితులు రాకుండా చూడాలని అన్నారు ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు దొరకక పెద్ద నగరాల్లో స్టార్ హోటల్స్ మూత వేసే పరిస్థితి వచ్చిందని గ్యాస్ సిలిండర్ ద్వారా చిరు వ్యాపారస్తులు అందకపోతే వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురై పరిస్థితి వస్తుందని సూరిబాబు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్డి మోహదీన్ వలి నండూరి వెంకటేశ్వరరాజు శృంగార పార్టీ రాజకుమార్ ఎస్ కె నాగుల మేర సిహెచ్ మురారి తోకల సూరిబాబు కృష్ణ కె ఏషియా ఎస్కే రఫీ పాల్గొన్నారు

# పంటల మార్పిడి, సాంకేతిక పరిజ్ఞానంతోనే రైతులకు లాభాలు : ప్రత్తిపాటి

జగన్ ఐదేళ్లలో రైతులకు మొండిచెయ్యి చూపిస్తే, చంద్రబాబు వారికి అండగా నిలిచారు : ప్రత్తిపాటి.
పల్నాడు జిల్లాలో మూడు విడతల్లో 2.40 లక్షల రైతులకు రూ.455.43 కోట్ల సాయం అందించారు: ప్రత్తిపాటి.
జగన్ రైతులకు మొండిచెయ్యి చూపిస్తే, చంద్రబాబు ఆపన్నహస్తం అందిస్తున్నారు : ప్రత్తిపాటి
ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్కరూపాయి రైతులకివ్వలేదు.. ఒక్క పనిముట్టు అందించలేదు : ప్రత్తిపాటి
వ్యవసాయాన్ని, రైతాంగాన్ని కోలుకోలేని విధంగా జగన్ నష్టపరిచారు : ప్రత్తిపాటి
సబ్సిడీలు, రాయితీలతో పాటు, ఆర్థిక సాయం, యాంత్రీకరణ పరికరాలు, నాణ్యమైన విద్యుత్, గిట్టుబాటు ధర అందిస్తోంది : ప్రత్తిపాటి
రైతులు పంటమార్పిడితో అధికలాభాలు పొందవచ్చు. పచ్చిమిర్చి, మొక్కజొన్న, బొప్పాయితో లాభాలు పొందామని పలువురు రైతులు చెప్పారు : ప్రత్తిపాటి.
ఎంపీ లావు, జిల్లా కలెక్టర్ కృతికాశుక్లాతో కలిసి అన్నదాత సుఖీభవ సాయం అందచేసిన ప్రత్తిపాటి
వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించి, రైతలతో మాట్లాడిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్
గ్రీన్ హౌస్ లలో ఉద్యాన పంటలు సాగుచేస్తే అధిక లాభాలు వస్తాయి : ఎంపీ లావు
దేశంలో ఎప్పుడు విపత్తులు, సంక్షోభాలు వచ్చినా, ఎప్పుడూ ఆహార కొరత ఏర్పడకపోవడానికి రైతుల కష్టమే కారణం : ఎంపీ లావు
రాష్ట్రంలో 2 లక్షల మంది రైతులకు ప్రభుత్వం ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు అందించింది : లావు
అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ సాయం అందిస్తాం : కృతికా శుక్లా






చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 14 : చిలకలూరిపేట : ఖరీఫ్ సాగుఖర్చులకు ప్రభుత్వం అందించిన అన్నదాత సుఖీభవ సాయం ఉపయోగపడుతుందని, దుక్కిదున్ని భూమిని సాగుకు సిద్ధం చేసే రైతులకు ప్రభుత్వసాయం మేలు చేస్తుందని, ఐదేళ్లు జగన్ రైతులకు మొండిచెయ్యి చూపిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు వారికి అన్నివిధాలా అండగా నిలుస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన నాదెండ్ల మండలం ఎండుగుంపాలెంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, పల్నాడు కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాతో కలిసి రైతులకు అన్నదాత సుఖీభవ సాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్లు రైతులతో మాట్లాడి, సాగువిధానాల గురించి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అందించే సబ్సిడీలు, రాయితీలపై రైతాంగానికి అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు హాజరైన రైతాంగాన్ని ఉద్దేశించి వారు ప్రసంగించారు

చంద్రబాబు నాయకత్వం..రైతులకు రక్షణ కవచం : ప్రత్తిపాటి

కూటమిప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని, చంద్రబాబు నాయకత్వం రాష్ట్ర రైతులకు నిజంగా గొప్ప రక్షణ కవచమని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ ఐదేళ్లపాటు రైతుల్ని నిలువునా మోసగించాడని, ఇస్తామన్నరూపాయి ఇవ్వకపోగా, కష్టపడి రైతులు పండించిన పంట ఉత్పత్తులకు కూడా గిట్టుబాటు ధర అందించలేకపోయాడని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాత సుఖీభవ తొలివిడత సాయం అందించారన్నారు. మూడు విడతల్లో కలిపి పల్నాడు జిల్లాలో 2.40 లక్షల రైతులకు రూ.455.43 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందచేసిందన్నారు. నేడు మూడోవిడత కింద రూ.135.48 కోట్లు అందించామన్నారు.

పంటమార్పిడితోనే రైతులకు లాభాలు..

పంటమార్పిడితో పాటు.. సాంకేతిక పరిజ్ఞానంతో సాగు వ్యయాన్ని రైతాంగం తగ్గించవచ్చని, అదనంగా లాభాలు పొందవచ్చని ప్రత్తిపాటి సూచించారు. పలువురు రైతులతో తాము మాట్లాడితే వారు వివిధ రకాల కొత్త పంటలతో లాభాలు పొందినట్టు చెప్పారన్నారు. పచ్చిమిర్చి, బొప్పాయి, మొక్కజొన్నతో ఈ ఏడాది బాగా లాభాలు వచ్చాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ముమ్మాటికీ రైతు పక్షపాత ప్రభుత్వమేనన్నారు.

రైతులు వ్యాపారుల్లానే ఆలోచించాలి..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, రాయితీలతో రైతులు తమ సాగు భారాన్ని తగ్గించుకోవాలని, కొత్త సాగు విధానాలతో అధిక దిగుబడులు సాధించాలని ప్రత్తిపాటి సూచించారు. కష్టంతో పాటు.. పంట ఉత్పత్తుల విక్రయంలో రైతులు కూడా వ్యాపారుల్లానే ఆలోచించాలని, పెట్టేపెట్టుబడికి తగినట్టుగా లాభాలు పొందడంపై దృష్టి సారించాలని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

చమురు..గ్యాస్ సమస్యను కేంద్రం సమర్థంగా ఎదుర్కొంటోంది..

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తాత్కాలికమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రధాని మోదీ సమర్థ నాయకత్వం, ముందుచూపుతో సమస్యల్ని అధిగమిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా సమస్యపై మాట్లాడిన ఆయన.. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత కొంతమేర ఉందని, దాన్నికూడా కేంద్రప్రభుత్వం అధిగమిస్తోందన్నారు. సామాన్యుడిపై కొంతమేర భారం పడినప్పటికీ, ప్రభుత్వాలు సమస్యను పరిష్కరిస్తాయన్నారు.

2 లక్షల మంది రైతులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు : ఎంపీ లావు

రాష్ట్రంలో 2 లక్షల మంది రైతులకు ప్రభుత్వం ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు అందించి ఎప్పటినుంచో ఉన్న సమస్యను పరిష్కరించిందని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయాన్ని రైతులు సాగుకు మాత్రమే వినియోగించాలని ఆయన సూచించారు. దేశంలో ఎలాంటి విపత్తులు, సంక్షోభాలు తలెత్తినా.. ప్రజలకు ఆహారం అందించడంలో రైతుల సాయం మాత్రం ఎప్పటికీ మరువలేనిదని లావు కొనియాడారు. రైతుల కష్టమే మనందరి కడుపు నింపుతోందనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. అలాంటి రైతులకు కొంత చేదోడుగా ఉండాలనే కేంద్రసాయానికి, రాష్ట్రసాయం కలిపి మొత్తంగా ఏటా ప్రతి రైతుకు రూ.20వేల ఇన్ పుట్ సబ్సిడ సాయం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ సాయాన్నిరైతులు సాగుకుమాత్రమే వినియోగించాలని లావు సూచించారు. ప్రభుత్వ ధృవీకరణ పొందిన కంపెనీల నుంచే నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు కొనాలని అప్పుడే రైతులు నష్టపోకుండా ఉంటారన్నారు. గ్యాస్ సరఫరాపై మహిళలు ఎవరూ ఆదుర్దా పడాల్సిన పనిలేదన్నారు.

రైతులతో పాటు మహిళలకు అందించే పథకాల్ని వారు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ కృతికా శుక్లా

ప్రభుత్వాలు రైతులతో పాటు మహిళలకు వివిధ పథకాలు, స్వయం ఉపాధి రుణాలు అందిస్తున్నాయని, వాటిని గ్రామీణ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. డ్రోన్ల వినియోగంతో సాగు భారం తేలికవుతుందని ముఖ్యంగా పురుగుమందుల పిచికారీ ఎంతో సులభమవుతుందని ఆమె తెలిపారు.

రైతులు యాంత్రీకరణ పరికరాలతో సాగును తేలిగ్గా చేయవచ్చన్నారు. ఉద్యాన పంటలతో అధిక లాభాలు వస్తాయని, రైతులు వాటిసాగుకు అధిక ప్రాధాన్యమివ్వాలని ఆమె హితవుపలికారు.

ఈ కార్యక్రమంలో డిఏవో జగ్గారావు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, రైతు నాయకులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, గట్టినేని రమేష్, గ్రామ నాయకులు గట్టినేని విజయ్ సాయి , గట్టినేని సుమంత్, గోరంట్ల కోటేశ్వరరావు, నందిగాం నాగబాబు, నెల్లూరి రామారావు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయమే లోక్ అదాలత్ లక్ష్యం - సీనియర్ సివిల్ జడ్జి ఎండీ ఇష్రత్ ఫాతిమా.





మంగళగిరి, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 14: సత్వర న్యాయమే లోక్ అదాలత్ లక్ష్యమని గుంటూరు సెకండ్ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), మంగళగిరి ఇంచార్జ్ సీనియర్ సివిల్ జడ్జి ఎండీ ఇష్రత్ ఫాతిమా అన్నారు. శనివారం మంగళగిరి కోర్టుల ప్రాంగణంలో నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కక్షి దారులు రాజీ పడదగ్గ కేసులను రాజీ చేసుకుని సమయం, డబ్బు ఆదా చేసుకోవాలన్నారు. న్యాయవాదులు కూడా లోక్ అదాలత్ కు సహకరిస్తున్నారన్నారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కే సురేష్ బాబు మాట్లాడుతూ రాజీమార్గమే రాజ మార్గమని, లోక్ అదాలత్ లో రాజీ పడితే కక్షిదారులు ఇరువురు విజేతలేనన్నారు. లోక్ అదాలత్ ల గురించి కొంతమేర ఒత్తిడి ఉన్న మాట వాస్తవమేనని, న్యాయవాదులు న్యాయమూర్తులు కలిసికట్టుగా సమన్వయంతో కక్షిదారులతో మాట్లాడి పలు కేసులు రాజీ చేయడం జరిగిందన్నారు.

అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎం ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ లోక్ అదాలత్ ల విజయానికి న్యాయవాదుల కృషి ఎంతో ఉందన్నారు. గుంటూరు జిల్లా నాలుగవ అదనపు సెషన్స్ జడ్జి నెల రోజులుగా కేసులు మానిటరింగ్ చేశారని, న్యాయవాదులు, కక్షిదారులు సహకరించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకా శివరామ్ ప్రసాద్, బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మంచినీటి కోనేరుకు 20 లక్షల తో రక్షణ కంచె





ఫిరంగిపురం : పెన్ పవర్ ప్రతినిధి మార్చి 14: స్థానిక మంచినీటి కోనేరుకు రూ.20 లక్షల వ్యయంతో కోనేటి తాగునీటి చెరువు చుట్టూ రక్షణ కంచెను ఏర్పాట్లు చేసిన కోనేటి తాగునీటి చెరువు కంచెను శనివారం తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. ఫిరంగిపురం గ్రామానికి చెందిన రామిశెట్టి శిల్ప అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వీ ఐ టీ డిజైన్ సాఫ్ట్‌వేర్ సంస్థ, జర్మనీకి చెందిన రోటరీ క్లబ్ ర్యూట్లింగెన్--ట్యూబింగెన్ సహకారంతో ఈ పనులు చేపట్టారు. త్రిదేమ సేవా సంఘం కార్మెల్‌పేట -- ఫిరంగిపురం ఆధ్వర్యంలో నిర్మాణం మరియు నిర్వహణ చేపట్టారు. ఈ సందర్భంగా కార్యక్ర మాని ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ప్రజల అవసరాలకు దోహతపడే స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మండవ చిన్న నరసింహారావు, సొసైటీ చైర్మన్ కటికల రాము, తహసిల్దార్ ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, నాయకులు కటికల అప్పారావు, యనమాల ప్రకాష్, రిటైర్డ్ ఏ ఎస్ డబ్ల్యూ ఓ రామిశెట్టి జోజప్ప, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ సీతారామ కోవెలలో మహా కుంభాభిషేక మహోత్సవాలు.

మంగళగిరి, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 14: పాత మంగళగిరి శ్రీ సీతా రామ స్వామి వారి దేవస్థానం (సీతారామ కోవెల) లో మార్చి 12వ తేదీ నుండి 14 వరకు జరుగుతున్న శ్రీ సీతారామస్వామి వారి ద్వితీయ పుష్కరోత్సవ ప్రయుక్త మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా శనివారం శ్రీరామచంద్రుని కళ్యాణోత్సవ మండపం, నిర్మాణం పూర్తి చేసుకున్న వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాతఃకాల ఆరాధన, చతుద్వార పూజ, చతుర్థానార్చన, విశేష మంత్ర హోమాదులు, మహా పూర్ణాహుతి, సంప్రోక్షణ ప్రయుక్త మహా కుంభాభిషేకం, మహా నివేదన, వేద ఆశీర్వచన, ఆచార్య రుత్విక్ సన్మానం, తీర్థ ప్రసాద గోష్టి, శ్రీ సీతారాముల శాంతి కళ్యాణ మహోత్సవం జరిగింది. దాతలు సూర్య దేవర సుధీర్, శ్రీమతి సుధశ్రీ దంపతులు పూజలలో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త వీఆర్ శ్రీనివాస్ హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. ఆలయ అర్చక స్వామి నంబూరి సీతారామానుజాచార్యులు, అర్చక



బృందం కళ్యాణం, పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి జేవీ నారాయణ పర్యవేక్షించారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవం ప్రధాత మండలనేని చరణ్ తేజ శుభాకాంక్షలు




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 14 : చిలకలూరిపేట : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిలకలూరిపేటలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో భాగంగా ప్రముఖ ప్రదాత, జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ పార్టీ శ్రేణులకు మరియు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశయ బలం, అంకితభావమే పునాదిగా పుట్టిన జనసేన పార్టీ నేడు రాష్ట్ర రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగిందని కొనియాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ ,కూటమి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ చూపిన మార్గంలో నడుస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని చరణ్ తేజ పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ నాయకుడికి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.


# చెట్టుకి ఉరివేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 14 : నాదెండ్ల : గణపవరం గ్రామంలోని డొంక రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు, పొలం పనుల నిమిత్తం ఆ మార్గంలో వెళ్తున్న ఒక వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని వేలాడుతున్న వ్యక్తిని గుర్తించాడు. వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై నాదెండ్ల పోలీసులకు సమాచారం అందజేయగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. చెట్టుకు ఉరివేసుకున్న వ్యక్తి ఎవరు? ఎక్కడికి చెందినవారు? అనే విషయాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చిర్రావూరులో కృష్ణా జిల్లా ఉయ్యూరు డివిజన్ ఆర్డీవో పర్యటన.

మంగళగిరి, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 14: పట్టా భూముల్లో ఇసుక, మట్టి తవ్వకాలకు అనుమతులు పొందిన భూములను పరిశీలించిన ఆర్డీవో. ఆర్డీవో రాక సమాచారంతో పంటపొలాల వద్దకు చేరుకున్న చిర్రావూరు, రామచంద్రపురం, వీర్లపాలెం గ్రామాల రైతులు, పాడి రైతులు. లంక భూముల్లో ఇసుక తవ్వకాలు ద్వారా జరిగే నష్టాన్ని ఆర్డీవోకు వివరించిన రైతులు. ఇసుక తవ్వకాలు కారణంగా వేలాది మంది రైతులు, పాడి పరిశ్రమలు దెబ్బతింటాయని ఆర్డీవో వద్ద వాపోయిన రైతులు. ఇసుక, మట్టి తవ్వకాలతో వరద ముంపుకు గురై గేదెలు, మేకలు,గొర్రెలు మేపుకునే వారు జీవనం కోల్పోతామని ఆర్డీవో వద్ద ఆవేదన వ్యక్తం చేసిన పాడి రైతులు. రైతుల అభ్యంతరాలను పరిశీలించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని రైతులకు తెలిపిన ఆర్డీవో. రైతులకు



మద్దతు తెలిపిన సీపీఐ నాయకులు,రైతు సంఘాల నాయకులు.కృష్ణా జిల్లాలో ఇసుక తవ్వకాలకు అనుమతులు పొంది గుంటూరు జిల్లాలోకి ఎలా బాటలు వేసి రవాణా చేస్తారని, ఇప్పటివరకు ఇలా ఎప్పుడూ చూడలేదని అధికారులను ప్రశ్నించిన సీపీఐ నాయకులు. 10 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన ఇప్పటి వరకూ దుగ్గిరాల, తాడేపల్లి, మంగళగిరి మండలాల లంక భూములకు వరద ముంపు తక్కువ ఉండేది. అదే లంక భూముల్లో తవ్వకాలు జరిపితే 2 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన పొలాలు మునిగిపోతాయని ఆర్డీవోకు తెలిపిన సీపీఐ నాయకులు. రైతులకు, గ్రామాలకు నష్టం తీసుకువచ్చే తవ్వకాలను ప్రభుత్వం తక్షణమే అనుమతులు రద్దు చేయాలని లేనిచో ఆందోళనలు చేపడతామన్న సీపీఐ నాయకులు, రైతు సంఘాల నాయకులు.

# కాకర్ల వెంకట్రామిరెడ్డి, ఎపిజిఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్లు.

మంగళగిరి, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 14:ఉగాది నాటికి పీఆర్సీ, ఐఆర్ పై ప్రకటన చేయాలి లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదు. ఉద్యోగులను ముంచిన ప్రభుత్వం. ఉద్యోగులను పూచిక పుల్లలాగ చూస్తున్నారు. సచివాలయ ఉద్యోగులనైతే బాత్రూమ్ ల దగ్గర కాపలా పెడుతున్నారు. ఉద్యోగులు మరీ అంత నీచంగా కపడుతున్నారా? ఎన్నికలకు ముందు ఇచ్చిన 9 హామీల్లో ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇవ్వాల్సిన 4 డిఏలను పెండింగ్‌లో పెట్టారు. జగన్ ప్రభుత్వం వచ్చిన నెలకే ఐఆర్ ఇచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్ల యినా ఇవ్వలేదు. జగన్ ప్రభుత్వం నియమించిన పీఆర్సీ కమిషనర్ ని కూడా కూటమి ప్రభుత్వం నిలిపేసింది. ఇప్పటికీ కమిషన్ ను నియమించకపోతే ఇక ఎప్పటికి నియమిస్తారు? ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ.35 వేల కోట్ల బకాయిలు ఎప్పుడు ఇస్తారు? సంక్రాంతికి ఇస్తామన్న డిఏ కూడా చాలామందికి పడలేదు. గత ప్రభుత్వం ఇచ్చిన జీపిఎస్ ని పెండింగ్‌లో పెట్టారు. సీపిఎస్ ని తెస్తామన్న ఈ ప్రభుత్వం ఇప్పటికీ దాని గురించి ఎందుకు మాట్లాడటం లేదు? ధర్నా చౌక్ రకరకాల ఉద్యోగుల ధర్నాలతో దద్దరిల్లుతోంది. దాన్నిబట్టే ఈ ప్రభుత్వంపై ఉద్యోగులు ఎంత సీరియస్ గా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. టీచర్లకు యాప్ లను తగ్గిస్తామని చెప్పి మరింత వేధింపులకు దిగారు.